# ప్రేమే శాపమా? వరమా?

ప్రేమ వివాహాలు వుండటం సర్వసాధారణమై పోయింది. ఇట్లాంటి ప్రేమ ఉత్తరాల్ని చదువుతుంటే నాకెంతో విచిత్రమనిపిస్తుంది. ప్రేమ! ప్రేమనవలలు! ప్రేమ సినిమాలు!! చదువైనా పూర్తి కాని తల్లిదండ్రుల చాటు బిడ్డలు ప్రేమ అనే ఇంద్రజాలంలో చిక్కుకుని బంగారం లాంటి వారి భవిష్యత్తుని వేజేతులా నాశనం చేసుకుంటామంటూంటే, వారి అమాయక హృదయాలని తాత్కాలికంగా వేదన, కలగవచ్చు. కాని రచయిత్రిగా నా గురుతర బాధ్యత, నాకు పరిచయమైన వ్యక్తుల కథలవల్లా, నా స్వీయా సుభవాల వల్లా నాకెప్పుడో విదితం.

తెలిసి తెలిసే, అదే తప్పు మరో జంట చెయ్యబోతూంటే వారించటం నా ప్రథమ కర్తవ్యం.

నా పేరు సుధీర్. బి.యస్.సి. ఫైనల్ ఇయ్యర్ చదువుతున్నాను. మా ఇంటికి సమీపంలో వుంటున్న ఓ అసిస్టెంటు ఇంజనీర్ గారి అమ్మాయి సురేఖని నేను గాఢంగా ప్రేమిస్తున్నాను. ఆ అమ్మాయికి కూడా నేనంటే ఎంతో ఇష్టం. కాని మాది ఒకే కులం కాకపోవటం వల్ల, ఇటు మా అమ్మానాన్నలకీ, అటు ఆ అమ్మాయి తల్లిదండ్రులకి కూడా మాకు పెళ్ళి చెయ్యటం ఇష్టంలేదు. అందువల్ల మేమిద్దరం ఎవరికీ చెప్పకుండా, మరో వూరు ఎక్కడకయినా వెళ్ళి పెళ్ళి చేసుకుని సంసారం చెయ్యాలనుకుంటున్నాం.

మీ రచనలంటే మా ఇద్దరికీ చాలా ఇష్టం. ఇంకా చెప్పాలంటే మీరు మా అభిమాన రచయిత్రి. మీరివ్వబోయే సమాధానం మీద మా భవిష్యత్తు ఆధారపడి వుంది. మమ్మల్నీ, మా పరిస్థితుల్నీ సరిగ్గా అర్థం చేసుకుని సరయైన సలహా ఇస్తారు కదూ?''

పావు తావు కాగితం మీద కాబోయే ఆ గ్రాడ్యుయేట్ కుర్రాడు రాసిన వుత్తరాన్ని రెండోసారి చదివి మడిచి టేబుల్ మీద పెట్టి నెమ్మదిగా ఈజీ ఛేర్లో వ్రాలాను. రచనా వ్యాసంగంలో అడుగు పెట్టిన గత పదిహేను సంవత్సరాల్లో నూ, దేశం నలుమూలల నుంచీ వారం వారం నా కొచ్చే అయిదారు ఉత్తరాల్లోనూ, కనీసం ఒకటి రెండైనా ఇటువంటి ప్రేమ ఉత్తరాలు వుండటం సర్వసాధారణమై పోయింది.

★ ★ ★

రెండు సంవత్సరాల క్రిందట.

''గుత్తి వంకాయకూర ఈ రోజు బ్రహ్మాండంగా వుందోయ్. ఏమిటీ విశేషం... శ్రీవారు ఇంకా ఏదో చెప్పబోతున్నారు. ఇంతలో వారి మాటల్ని మధ్యలో ఆపేస్తూ కాలింగ్ బెల్ మోత.

రివ్వున పరుగెత్తుకుని వెళ్ళి తలుపు తెరిచాను. ఎదురుగా సగం నెరసిన జుట్టుతో దాదాపు యాభై అయిదు సంవత్సరాల ఓ వ్యక్తీ, పక్కనే మిలమిల మెరిసే చక్కల్లాంటి అందమైన కళ్ళతో, అంతకంటే అందమైన ఓ ఇరవై సంవత్సరాల ఆడపిల్లా— ఇద్దరూ అపరిచితులే, నా వంక ఎగాదిగా చూశారు.

''రచయిత్రి సువర్చలాదేవి గారు మీరేనను కుంటాను'' అర్థోక్తిలో ఆగిపోయిన ఆయన ప్రశ్నకి సమాధానంగా,

''ఔనండీ... మీరు...'' అంటూనే నేను సగంలో ఆపేశాను మాటల్ని.

''నా పేరు కొండలరావు. ఈ అమ్మాయి నా కూతురు శ్యామల. మీకేభ్యంతరం లేకపోతే కొద్దిగా పర్సనల్ విషయాలు మాట్లాడాలని వచ్చాను.''

''ఎంత మాట. కొద్దిసేపు మీరు ఆ గదిలో కూర్చోని విశ్రాంతి తీసుకోండి. మావారి భోజనం పూర్తికాగానే వారిని ఆఫీసుకి పంపిస్తాను. తీరుబడిగా మాట్లాడుకోవచ్చు'' అని వాళ్ళిద్దర్నీ గదిలో కూర్చోబెట్టి వంట ఇంట్లోకి వడిచాను.

ఓ అరగంట తరువాత శ్రీవార్ని ఆఫీసుకి సాగనంపి నెమ్మదిగా వాళ్ళిద్దరూ కూర్చోన్న గదిలోకి వెళ్ళి సోఫాలో కూర్చోన్నాను.

కొండలరావు నెమ్మదిగా గొంతు సవరించుకుని చెప్పటం ప్రారంభించాడు. ''నేనీ వూళ్ళో హైస్కూల్లో సైన్స్ టీచర్‌గా పని చేస్తున్నానమ్మా. నాకు శ్యామల ఒక్కతే కూతురు. కొడుకులు కూడా లేరు. దేవుడి దయవల్ల ఆర్థికంగా మాకేమీ ఇబ్బందులు లేవు. పిత్రార్జితం అయిదా రెకరాల పొలం వుంది. కాస్తో కూస్తో డబ్బు కూడా వుందనుకోండి. శ్యామల బి.ఏ. పాసయి బి.ఇడి. ప్రైవేటుగా చేస్తోంది. మా ఇంట్లో వారందరం మీ రచనల్నీ, ముఖ్యంగా పాఠకుల సమస్యలకి మీరిచ్చే సమాధానాల్నీ ఎంతో శ్రద్ధగా ఫాలో అవుతూంటారు.

ఒకటి రెండు లక్షలయినా కట్నమిచ్చి శ్యామలకి మంచి వరుణ్ణి తేవాలని నా సంకల్పం. కాని మా అమ్మాయి ససేమిరా ప్రస్తుతం పెళ్ళి చేసుకోనంటోంది. తరచి తరచి అడగ్గా అసలు విషయాలు బయట పెట్టింది.

''ఎవరికైనా మనసిచ్చిందంటారా?''

''ఎక్జాట్లీ. ఒక్కటే కూతురు కావడం వల్ల చిన్నప్పట్నుంచీ అది ఆడింది ఆటగా పాడింది పాటగా అల్లారు ముద్దుగా పెంచాం. కులాంతరమైన ఫర్వాలేదు అది ఎవర్నయినా ప్రేమించి పెళ్ళి చేసుకుంటానంటే నిరాపేక్షణీయంగా వొప్పుకుని పెళ్ళి జరిపిస్తాం. దాని సంతోషంకంటే మాకింకేం కావాలి? కాని అది ఎవర్ని ప్రేమించిందో తెలుసా?''

''ఎవర్ని?'' కుతూహలంగా అడిగాను. శ్యామలని చూస్తూంటే నాకెంతో ముచ్చటగా వుంది. అందమైన విగ్రహం. అందానికి తోడు సరస్వతీ కటాక్షం. సంస్కారవంతులైన తల్లిదండ్రులు. ఆమె ఎవర్ని కోరితే వారికిచ్చి పెళ్ళి చేసే సంస్కార హృదయులు వాళ్ళు. ఇటువంటి వడ్డించిన విస్తరిలాంటి జీవితం ఈ కాలంలో ఎంతమందికుంటుంది.

''సినిమా నటుడు రంగబాబుని, పెళ్ళి చేసుకుంటే అతన్నే చేసుకుంటాను లేకపోతే కన్యగానే వుండిపోతానని మారాం చేస్తోంది.''

# కావూరి భాస్కరరావు

వులిక్కి పడ్డాను. అందమైన కలలో అప శృతి.

''అతనికి ఇంతకు ముందే పెళ్ళయిందనీ, ఇద్దరు పిల్లలు కూడా వున్నారని విన్నాను.''

''అయినా సరే. అతనికి రెండో భార్యగానైనా వుంటానని, కాదూకూడదూ అంటే వుంపుడు కత్తెగానయినా వుంటాననీ ఒకటే నస...''



హతోస్మి. నేటి సినిమాల ప్రభావం యువతీ యువకుల హృదయాల్లో ఇంత గాఢంగా ముద్ర వేస్తోందన్న మాట.

''రంగబాబుని ఎప్పుడైనా ప్రత్యేకంగా చూశావా శ్యామలా?''

శ్యామల నా వంక అలవోకగా చూసింది. ''సినిమాల్లో రోజూ చూస్తూనే వున్నాం కదండీ.''

వస్తున్న నవ్వుని బలవంతంగా అణుచుకున్నాను. నేను తన ప్రేమని పరిహాసిస్తున్నాని ఆ పిల్ల అనుమానిస్తే, తన మనసులోని మాటని బయట పెట్టకపోవచ్చు.

''సినిమాల్ని చూసీ, సినిమా పత్రికల్ని చదివీ ప్రేమించటం సరియైన పద్ధతి కాదమ్మా. ముఖాముఖీ పరిచయం లేకుండా మనసు పారేసుకోవటం వివేకం అనిపించుకోదు.''

రెండు నిమిషాల పాటు గాఢమైన నిశ్శబ్దం. ''నన్నేం చెయ్యమంటారు కొండలరావు గారూ?''

''నువ్వే ఈ సమస్యని ఎలాగైనా పరిష్కరించాలమ్మా. నీ మాట మీదమాకంత విశ్వాసం వుంది.''

నవ్వి అన్నాను— ''ప్రతి మనిషిలోనూ ఏవో బలహీనతలు వుంటాయన్నది నిర్వివాదాంశం. వుదాహరణకి ఈ జటిలమైన సమస్యా పరిష్కారం కోసం— ముక్కూ మొఖం తెలియని నా వద్దకు మీరు రావడం నా యిగోని పెంచుతోంది. సినిమాల ప్రభావంలా గానే రచనా ప్రభావం కూడా పాఠకుల్ని ఎలా విచలితుల్ని వేస్తుందో— వారి హృదయాల మీద ఎంతటి పటిష్టమైన ప్రభావం చూపిస్తుందో ఈ సంఘటనే తార్కాణం. అందువల్లే రచయిత్రుల్ని చిత్తశుద్ధితో రచనల్ని చెయ్యమని నేను పదే పదే కోరుతూం టాను.

శ్యామల జీవిత సమస్యని పరిష్కరించమని నా రచనల ప్రభావంతో వుత్తేజితులై నా వద్దకు వచ్చిన మీరు నా బంధువులకంటే ఎక్కువై నారు. ఒకటి రెండు రోజులు శ్యామలని నా దగ్గర వుండనివ్వండి. ఆమె మనసుని అర్థం చేసుకొని ఒక పరిష్కారం మార్గం చూపేందుకు ప్రయత్నిస్తాను. ఏమంటారు?''

కొండలరావు గారు అంగీకార సూచకంగా తలూపారు. శ్యామలతో మాట్లాడిన ఒ అరగంట తరువాత ఆయన వెళ్ళిపోయారు.

ఆ మాటా ఈ మాట మాట్లాడి శ్యామలకి

క్రొత్తదనం పోగొట్టాను. తరువాత నెమ్మదిగా ఆమెనుంచి రాబట్టిన సమాచారం వల్ల నాకు అర్థమైందేమింటంటే, రంగబాబుతో డైలాగ్స్ చెప్పినా ప్రణయ సన్నివేశాల్లో నటించినా, భార్య ని (సినిమాల్లో) లాలించినా శ్యామల మనసు మనసులో వుండదు. భర్తంటే అలా వుండాలనీ, అతని ఆకర్షణా, పర్సనాలిటీ ఆమెని సమ్మోహి తురాలిని చేశాయని.

ఎంత పిచ్చిపిల్ల! వృత్తిపరంగా నటిస్తున్న అత ని నటనే నిజమనీ, మేకప్‌లో అట్టహాసంగా కనిపి స్తున్న అతని రూపమే నిజమనీ గుడ్డిగా నమ్మి ఎంత భ్రమలో పడిపోయింది.

రచయిత్రిగా నాకున్న పేరు వల్ల మర్నాటి వుదయం ఎనిమిది గంటలకి రంగబాబు నా ఎప్పాయింట్‌మెంట్ సులభంగానే దొరకింది.

శ్యామలని తీసుకుని ఆటోలో రంగబాబు ఇంటికి చేరుకున్నారు.

ఆ రోజు షూటింగ్ లేని కారణం వల్ల రంగ బాబు మామూలుగా వున్నాడు. అతని భార్యనీ, పిల్లల్నీ పరిచయం చేసుకుని వారితో కాస్సేపు ముచ్చటించిన తరువాత రంగబాబుతో అనేక విషయాల్ని మాట్లాడుతూ రెండు గంటల సేపు కాలక్షేపం చేశాం.

తిరిగి మా ఇంటికి వచ్చేటప్పుడు ఆటోలో శ్యామల గంభీరంగా వుండిపోయింది. మాట్లాడ కుండా ఏదో ఆలోచిస్తూ కూర్చుండి పోయింది.

ఆమె ఆలోచనలకి ఆమెని వదిలేసి నేనూ మధ్యాహ్నం వరకూ మౌనంగా వుండిపో యాను. భోజనాలయి కాస్సేపు విశ్రాంతి తీసు కున్న తరువాత మెల్లగా అడిగాను.

"ఏం శ్యామలా రంగబాబు గురించి నీ అభి ప్రాయం ఏమిటి?"

శ్యామల కళ్ళల్లో నీళ్ళు కమ్ముకొచ్చాయి.

"సారీ అక్కా! ప్రత్యక్షంగా అతన్ని చూసి మాట్లాడినపుడు నేను ప్రేమిస్తున్న రంగబాబు ఇతనేనా అన్పించింది. ముఖం మీద వికారంగా వున్న ఆ మచ్చలు, సగం వూడిపోయి బట్టతలగా కనిపిస్తున్న అతని తల, సినిమాల్లోని మృదుత్వం, ఆకర్షణాలేని అతని మాటలు— ఇతన్నీ గురించా నేనింతకాలం కలలు కన్నదీ, ఇటువంటి వ్యక్తి గురించా మా నాన్నగార్ని కష్టం కలిగించిందీ అనిపించింది. నేనింతకాలం ఎంత మాయ ప్రపంచంలో విహరించానో ఆలోచిస్తుంటే నా మీద నాకే అసహ్యం వేస్తోంది."

"అదే సినీ టెక్నిక్ చెల్లీ! ఇందులో నువ్వంత సిగ్గు పడాల్సిన పనేం లేదు. నువ్వేకాదు... నీలాం టి వారు ఎందరో వున్నారు ఈ ప్రపంచంలో. నువ్విప్పుడైనా నిజం గ్రహించినందుకు సంతో షంగా వుంది."

భారం తీరిన హృదయంతో, నేనిచ్చిన చీరా రవికల గుడ్డా తీసుకుని మార్నాడు సంతోషంగా ఆటోలో వాళ్ళింటికెళ్ళి పోయిన శ్యామల ఇప్పటి కీ అప్పుడప్పుడూ నాకు కనిపిస్తూనే వుంటుంది తన ఇంజనీర్ భర్తతో కలిసి.

ప్రేమ ఉత్తరాల్ని చదవటం నా దైనందిన జీవితంలో ఒక భాగమై పోయిందనే చెప్పాలి. ఇటువంటి ఉత్తరాల్ని రాసిన ఓ నలుగురి గురించి తరువాత వివరాలు సేకరించాను. ఈ ప్రేమ ఉత్తరం వ్రాసిన సంవత్సరంలోనే వారు నలు గురూ ప్రేమించిన వార్ని కాక మరెవరినో పెళ్ళా డి హాయిగా వున్నారు పిల్లాపాపాతో. నాలో నేను నవ్వుకున్నాను. వారు ఉత్తరాల్లో రాసినట్లు ఆత్మ హత్యా చేసుకోలేదు. దేవదాసులూ కాలేదు. ఇదీ ఈ తరం ప్రేమ!

"అవునుగాని సువర్చలా మరి ఈ ప్రేమ అనే పదానికి అర్థమేలేదంటావా? ప్రేమికుంద రూ ఇలాగే ప్రవర్తిస్తారంటావా?" అని ఓసారి మా శ్రీవారు అడిగారు.

"ఎక్కడో వెయ్యిలో ఒకళ్ళో ఇద్దరో వుం టారండీ నిజంగా ప్రేమకి అర్థం తెలిసిన వా ళ్ళూ హృదయ పూర్వకంగా ప్రేమించిన వాళ న్నూను, మిగిలిన కేసులన్నీ తాత్కాలికంగా వ్యా మోహమో, ఆకర్షణే అయి వుంటాయి."

"లోకం తీరు తెలిసిన దానిలా ఈ టీనేజ్ తరానికి నువ్వు ప్రేమని గురించి సలహాలు ఇస్తు న్నావు. బాగానే వుంది. మరి నువ్వూ చేసిన పనేమిటీ? నువ్వూ ఆ ఆకర్షణ ప్రభావానికి లోనుకాలేదూ?" హృదయాంతరాల్లోంచి ఆత్మ నన్ను ప్రశ్నిస్తూనే వుంటుంది. కాదని నన్ను నేనెలా మభ్యపెట్టుకోగలను? అది ఆత్మ వంచన కాదూ?

"వినయ్ కుమార్! ఎంత అందమైన వాడు! నేను బి.ఏ. సెకండ్ ఇయ్యర్ చదువుతున్న రోజుల్లో మా క్లాస్‌మేట్. ఎంత చక్కటి గొం తు! ఓసారి మా కాలేజీలో జరిగిన ఫంక్షన్‌లో అతని పాట విని తన్మయురాల్నయ్యాను. శ్రోత ల్ని మంత్రముగ్ధుల్ని చేసిన అతనికి ఫస్ట్ ప్రయిజు దొరకటంలో వింతేమీ లేదు."

గులాబీ రంగు వంటి ఛాయ పెద్ద పెద్ద కళ్ళు. ఆజాను బాహు విగ్రహం. ఘంటసాల వంటి మధుర కంఠం. ఇంకేం కావాలి. వయస్సులో వున్న ఆడపిల్ల అతని ఆరాధనలో మునిగిపోవటా నికి.

కళ్ళు మూసినా తెరిచినా అతని రూపం నవిచలితురాల్ని చేసేది. అతని సాన్నిధ్యంలో నన్ను నేనే మరచిపోయేదాన్ని. స్తంభించిన కాలా న్ని గుర్తు చేస్తూ అతను వెళ్ళిపోతూంటే మనసు మౌనంగా రోదించేది. ఏమిటీ విచిత్రం. ఇదే నా ప్రేమ అంటే. అయివుండాలి. లేకపోతే ఏమిటి నాకీ తియ్యనిబాధ?

మనసులు దగ్గరయ్యాం. మనసులు విప్పి చెప్పుకున్నాం. త్వరలోనే మా నాన్నగారితో మాట్లాడి పెళ్ళికి ఏర్పాట్లు చేస్తానని నవీన్‌కు మార్ చెప్పినప్పుడు నా వళ్ళు పులకరించింది. కలల్లో తేలిపోతూ ఆ రోజు ఇంటికి ఎట్లా వచ్చా నో నాకే తెలిదు.

నాన్నగారు వుద్దండులు. మా గురించి ఎలా

## సోమీ ఆలీ ప్రేమకలాపం



సోమీ ఆలీ సల్మాన్‌ఖాన్ ప్రేమలో పడిం దన్న వార్త విని సోమీ ఆలీ తల్లి మంచం పట్టిం దట!

ఇలాంటి వ్యథవేశాలు సినిమాల్లోకి వెళ్ళాక అందరు వేస్తారు. అందుకు నీవు వెళ్ళొద్దు అని సోమీకి ముందుగానే చెప్పిందట ఆమె తల్లి. తల్లి మాట కాదని వెళ్ళిన సోమీ ఆలీ ఇపుడు తల్లి మంచం పట్టిందని తెలుసుకుని బాధపడుతుం దట!



## మీనాక్షి డబుల్ డాన్స్

ఇటీవల మీనాక్షి శేషాద్రి ఒక ప్రత్యేక సభలో హాజరు కావడానికి పూనా వెళ్ళింది. అక్కడ ఆ సంస్థ వారు మీనాక్షిని 'ఒడియా నృత్యం' వేయమని అడిగారు. సరే అంటూ నృత్యం వేసింది. తరువాత ప్రక్కనే వున్న స్టేజ్ పైకెళ్ళింది. ఆ స్టేజి డిస్కోడాన్స్‌కి కేటాయించిందట. అంతే అక్కడున్న మన హీరోయిన్ అభిమానులు డిస్కోడాన్స్ వేయమని పట్టు పట్టారు.

శాఖాహారం తరువాత మాంసాహారం తినక తప్పలేదు మీనాక్షికి.

తెలుసుకున్నారో మరి మర్నాడు కాలేజీకి బయల్దేరుతూంటే నన్ను పిలిచి అడిగారు. "ఏమ్మా సువర్చలా! నవీన్‌కుమార్ అంటే నీకిష్టమే కదూ? అతనితో పెళ్ళి నీకిష్టమేననుకుంటాను."

"ఏం చెప్పను? అతను నా ఆరాధ్య దైవమని, అతనితో సాన్నిహిత్యం కంటే నేను జీవితంలో కోరుకునేది ఏమీ లేదని ఎలా వ్యక్తం చెయ్యను?"

మౌనంగా వుండి పోయాను. "మంచిది తల్లీ. అతని గురించిన వివరాలు తెలుసుకుని సంతృప్తికరంగా వున్నాయనుకుంటే అతనితో నీ పెళ్ళి జరిపించటం నాకేమీ అభ్యంతరం లేదమ్మా."

మరో మాట మాట్లాడకుండా సుడిగాలిలా బయటికి పరుగెత్తుకుని వెళ్ళిపోయాను. ఆహా! నేనెంత అదృష్టవంతురాల్ని. నవీన్‌కుమార్ లాంటి అందగాడ్ని పెళ్ళాడటానికి పూర్వజన్మలో నేనెంత పుణ్యం చేసుకున్నానో గదా! అప్పటి నా పరిస్థితిని వర్ణించటానికి మాటలు చాలవు.

ఆనందమూ... కాదు... తన్మయత్వం... వుహు... కానేకాదు. పరవశత్వం. వారం రోజులు ఎలా దొర్లిపోయాయో నాకే తెలిదు.

"సువర్చలా! మధ్యాహ్నం రెండు గంటలకి అర్జంటు పని మీద నిన్నో చోటికి తీసుకెడతాను. రెడీగా వుండు" అన్నారోనాడు నాన్నగారు.

దాదాపు రెండు గంటల ప్రాంతంలో మేమిద్దరం ఎక్కిన ఆటో ఒక హోటల్ ముందు ఆగింది. ఇదంతా ఏమిటో తెలియకపోయినా, మౌనంగా నాన్నగార్ని అనుసరించాను. ఇరవై నెంబర్ గదిముందు నాన్నగారు ఆగిపోయారు. తలుపులు మూసివున్న ఆ గదిలోంచి ఓ యువతీ యువకులు మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

ఆ యువతి ఎవరూ? మా క్లాసుమేట్ సురేఖ కదూ? ఔను. సందేహం లేదు. సురేఖే! ఇంతకీ ఆ యువకులు... గుండె ఆగిపోయినట్లయింది. కళ్ళు గిర్రున తిరుగుతున్నాయి. నిలబడలేక పక్కనే వున్న స్తంభాన్ని ఆలంబనంగా నిల్చున్నాను. నా మధుర స్వప్నం కరిగిపోయింది.

పచ్చని నందనవనంలా వున్న నా హృదయంలో దావాగ్ని చోటు చేసుకుంది. అయ్యో! భగవంతుడా ఏమిటి నీ లీలలు. అమృత కలశాన్ని చేతికందిచ్చినట్లే అందించి అంతలో బలవంతాన లాక్కుపోయినట్లు... నవీన్‌కుమార్ మాటలు వినపిస్తున్నాయి..

"డోంట్ వర్రీ రేఖా! నన్ను నమ్ము. నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నానని వేరే చెప్పాలా? త్వరలోనే మా నాన్నగారితో మన విషయం చెప్పి పెళ్ళికేర్పాట్లు చేయించే బాధ్యత నాది. ఆయన నా అభీష్టాన్ని ఎప్పుడూ కాదనరు. ఒక్కడ్నే కొడుకుని కదూ? మా ఇంట్లో నేనెంత చెబితే అంత."

సురేఖ కిలకిలారావాలు.

ఇంటికి ఎట్లా చేరుకున్నానో నాకే తెలీదు. అద్భుతమైన అతని మనోహర రూపం వెనుక ఇంత విష హృదయాన్ని భగవంతుడెలా సృష్టించాడో? ఆ షాక్ నుంచి తేరుకోవటానికి నాకు దాదాపు రెండు నెలలపైనే పట్టింది.

ఆర్నెల్ల తరువాత బుద్ధిమంతురాల్లాగా నాన్నగారి కుదిర్చిన సంబంధాన్ని ఒప్పుకున్నాను. శ్రీవారితో నా పెళ్ళి జరిగిపోయింది. మరీ విచిత్రమైన విషయం ఏమిటంటే నవీన్‌కుమార్ లేకుండా నా జీవితమే లేదనుకుని మురిసిపోయిన నేను త్వరలోనే అదో పీడకలలా మరచిపోయాను. తరువాత అతన్ని పూర్తిగా మరచిపోయాను. అతన్ని ప్రత్యక్షంగా చూసినా ఎటువంటి చిత్తచాంచల్యానికి లోనికాని స్థితికి చేరుకున్నాను.

★★★★★

సుధీర్‌కి నేనేం జవాబిచ్చానో ప్రత్యేకంగా మీకు నేను చెప్పనక్కర్లేదుకదూ? ◆

### డబ్బులు

కొడుకును చదువుకోసం పట్నం పంపడానికి రైల్వేస్టేషన్ కొచ్చిన తండ్రి, కొడుకుతో "అక్కడికి చేరగానే ఉత్తరం వ్రాయరా" అన్నాడు.

"ఎన్ని రూపాయలు పంపమని వ్రాయాలి నాన్న" అడిగాడు కొడుకు.

— పురిని. నారాయణమూర్తి



### నవ్వు అంటే...?

మనకి, ఎదుట వారికీ మధ్యమాట నవ్వుతోనే ప్రారంభమవుతుంది.

మానవ బంధుత్వాన్ని సరళం చేసేది, ఒత్తిడిలను తగ్గించేది ఈ నవ్వే. నవ్వుతో వున్న మనల్ని చూస్తే ఇతరులు కూడా నవ్వుతారు. చిరునవ్వుతో కళకళలాడే ముఖం ఒక ప్రత్యేక వ్యక్తిత్వం. చిరు నవ్వుతో వికసించే ముఖం ఎంతో ఆకర్షణీయంగా వుండడమే కాకుండా, ఆముఖంపై విలాసవంతమైన విస్తృత వలయాలు ఏర్పడి ముఖాన్నే పూర్తిగా మార్చివేస్తుంది. అలసిపోయిన మనస్సుని విశ్రాంతి నిచ్చేది నవ్వు.

— పురిని నారాయణమూర్తి